

# ఆసిద్దీనందంతగలెయ్యో!

## కవికొండల వెంకటరావు

చిత్రకారుడు శీతారామయ్య బొమ్మొకటి వ్రాసి దాన్ని ఎవరిమ్రోల ముందు బహిరంగం చేదామా అని అనుకుంటూంటే అతని స్నేహితుడు కుశాలరావు వచ్చి అడిగేడు "నేటి ప్రొడక్షన్ ఏమిటోయి?" అని.



శీతారామయ్య అన్నాడు "ఐడియల్ బ్యూటీని చిత్రించేశాను ఏమనుకున్నావో" అని— అదివఱ కేమన్నా కాస్తచూచాయగా కనబడుతూవున్నా కనబడకుండా వుండేటట్టు తాను గీచిన బొమ్మమీది బొందుగుడ్డ ఇటు అటూ సరిగా బొమ్మను కప్పేటట్టు లాగుతూ—అంటే కుశాలరావు అన్నాడు "మహా మహా ఊరంతా గాలించి వెతికే నాకే దొరకడంలేదు ఐడియల్ బ్యూటీ. ఇంట్లోకూర్చుని కుంచె పాముకున్న మాత్రాన్ని నీకు దొరికిందీ అంటే నేన్నమ్మను. ఏది తియ్యి అయినా" అని అలా లాగబోయేడు తెర.

"ఆపనే ఎప్పుడూ చెయ్యకూడదని అనేక సార్లు వార్నింగు నేను ఇచ్చింది నీకు! ప్రతీ దానికీ ఓ ఉపన్యాసం, ఓ సెరిమనీ, ఓ మెథడ్, ఓ కంథ, ఎన్నివున్నాయి? అక్కడే ఆర్టిస్టుకూ ఆర్డినరీమాన్‌కూ వున్న పెద్ద డిఫరెన్సు. ఆర్డినరీమాన్ వుత్త బ్రూట్. సెలక్షన్ చేత కాదు వాడికి. సెలక్షన్ ఓవేళ చేయగలిగేడా ఎక్కడికక్కడే మీద బడి కొరికివేదామనే రక్కేసేదామనే రాక్షసోద్రేకము!" అన్నాడు కటుగ్గా శీతారామయ్య.

ఆమాటనుబట్టి నాటి డ్రాయింగు ఆతగాడిది చాలా ఎక్కువదే అయియుండాలి అని కుశాల్రావు ఊహించుకొన్నవాడై "మాటకు మాట తెగు" లన్నాడు. అసలు చూపెట్టకుండా రెండు తన్ని అవతలకు పంపేస్తే పంపెయ్యాగలడు తన స్నేహితుడు అని లోలో జ్ఞానం తెచ్చుకొని "అబ్బే? నీ ప్రవృత్తి గమనిద్దామని ఆలా లాగబోయేనే కాని లాగుతానా? నీ బొమ్మ నీచేత్తో అన్వీల్ చేసి నీవు చూపిస్తేనే బాగా వుంటుందన్న సంగతి నేను మాత్ర మెఱగనా? ఏది దయచేసి నీవు చూపించు" అని అడిగేడు.

"ముందు నానుండి Sources of this Ideal Beauty వినాలని వుందా లేదా, ఆమాటచెప్పు" అన్నాడు కొంచెం తమాయించి. శీతారామయ్య "అంత కంటేనా Interesting topic? Sources of Ideal Beauty దొఱికే యాపెద్ద boring well దొడ్లో వున్నట్టేగా! సోర్సు నెం. ౧ ఏమిటి?" అన్నాడు—చెవులు నిక్కపొడుచుకొని వినేవాడికి మల్లే ముందుకు మొగం చాపుకొని గడ్డం దోసిట్లో వుంచుకొని మోచేతులు మోకాళ్లమీద నిల్పుకొని, మోకాళ్లు బెసక్కుండా పాదాలు నేలను నిలద్రొక్కుకొని కుర్చీమీద కుశాలరావు గొప్ప pose తీసికొన్నాడు composed గా.

"అయితే విను" అన్నాడు శీతారామయ్య. "సోర్సు నెం. ౧ వార్డు నెం. ౫ లో ఈ వూళ్లోదే ఓ అమ్మాయి. ఎప్పుడన్నా అదృష్టం వున్న వాడివైతే ఆ పాదాలు చూడగలవు. ఆ పాదాల నఖాలు most prominent, మడమలు most significant, స్టైపి సైలెంట్, at the same time re-sounding in the heavens! Imagine!" అన్నాడు. "సోర్సు నెం. ౨ బెజవాడ రైల్వే ప్లాట్‌ఫారమ్మీద ఒక కడాని వన్నె కర్ణాటక దేశపు పదాఱేళ్ల కన్నియయొక్క బిళ్లగోచీ చీరకట్టు వెలయించిన రెండు పిక్కల నిగారింపూను. Very smooth, my looks skated, very steady, very magical! very musical! సోర్సు నెం. 3.

"చీమలు దూఱని చిట్టడివిలో
చేదలు చిఱగని సింగారపు నుయి
చేరువ చూచిన చెంచు లక్ష్మితోడ."

దాని ఉదుటు అరే! నీళ్లు తోడుకు కుండ బుజాన్ని ఎత్తుకోబోయే ముందు, ఉతుకుతాతి అంచునే ముని వ్రేళ్లాంచి, రంగు రంగుల గుండారు బొంత డాకాలినుంచి ఇటూ అటూ తొలగించుక మోకాలి వంపునే కుండెత్తుకున్న సందర్భాన్ని చూపించింది. అరే! అదీ సోర్సు నెం. 3 నడుముకు సోర్సు నెం. ౪ సినీమాస్టార్ పంకజాక్షిది. కిటకిట కిటకిట టాకీలో undertone! సోర్సు నెం. ౫. చెప్పనా మాననా? నీకూ తెలిసేయుంటాయి. దానివి! దానివి! రెండూ రెండు కదలని గువ పిట్టలు. వాటి ముక్కులమీద జంపర్ రెండు కొయ్యల డేరాలా లేచి పోవలసిందే. సోర్సు నెం. ౬ కు ఫలితాలు మెడ, బుజాలు, చేతులు, కంఠం. అవతలవీధి అంగనా మంగనా మధ్యమే మాధవం మాధవం మాధవం మధ్యమే అంగనా అన్నట్టు ఆడిపొయ్యే అగ్రజాతి హరిభజన అసాధారణ యౌవనాంగివి. సోర్సు నెం. ౭ ను బట్టి గ్రహించినవి జుట్టుకట్టు మేలిముసుగు కలకత్తాలో హఠాత్తుగా కనబడితే



మేనత్త కూతుర్లే కనిపించిన ఆంధ్ర వనితా రత్నానివి. పోర్ట్రు నెం. ౮. బొట్టుకు మూలాధారం. ఆ పోర్ట్రు ఏదంటే నూతనంగా వివాహమైన మహారాష్ట్ర వర్జిన్‌విడో వివేకవతి. మొసలు పోర్ట్రు నెం. ౯ ఎంత ఆర్టిస్టయినా చెప్పడు. అసలు బొమ్మలోనే ఆ భాగానికి ఆకో అలమో డొంకో వెంకో ఇసకో కసవో అడ్డమేస్తాడు. How do you like now the whole?" అన్నాడు శీతారామయ్య.

"చూణ్ణియి చెప్తాను" అన్నాడు కుశాలరావు తహతహ పడుతూ. శీతారామయ్య unveil చేసి "చూడు" అన్నాడు.

"ఆస్! దీసందం తగలెయ్యా! నాకేసే చూస్తోంది రో శీతారామయ్యా నీ ఐడియల్ బ్యూటీ!" అన్నాడు కుశాలరావు బిగ్గరగా గొంతెత్తి.

"షటప్ ఫూల్!" అని శీతారామయ్య ఒక్క అర్ధచంద్రప్రయోగ మిచ్చి కుశాలరావుని గుమ్మం అవతలకి నెట్టేశాడు.

కుశాలరావు నెత్తిని గుడ్డేసుకు నిర్గమించిన తరువాత కాస్త నిదానించి శీతారామయ్య తన Ideal Beauty బొమ్మకేసి చూచేడు. అది ప్రపంచంలో ఎటుపడితే అటే దృష్టి సారిస్తూ వున్నట్టు గోచరించింది.———కళ్ళు మూసుకు పరవశ మయిపోయేడు.

సంక్రాంతికి కావలసిన చక్కని యుడుపులు, గుడ్డలు పలువిధములైన స్వదేశీ సిల్కు చీరలు, జాకెట్టు రకములును,

కేశవరామ్ అండు కంపెని,

1/287, ఎస్ప్లనేడ్ రోడ్డు, మద్రాసులో దొరకును.